1

నవతెలంగాణ

నల్లగొండ

శుక్రవారం | ఏప్రిల్ 19 , 2024 | www.navatelangana.com

పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ తనిఖీ

నవతెలంగాణ- హాలియా

హాలియా పోలీస్ స్టేషన్ మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ తనిఖీ జేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా రికార్డ్ లు తనిఖీలు నిర్వహించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల ఏర్పాట్ల కి అవసరం ఐన భద్రత చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. హాలియా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ ,ఎస్సై సతీష్ రెడ్డి ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన కుంభం కృష్ణారెడ్డి

నవతెలంగాణ - నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ ముఖ్య నేత కుంభం కృష్ణారెడ్డి గురువారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కృష్ణారెడ్డి గత ఐదు సంవత్సరాల క్రితం పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరి తిరిగి గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, పూల వెంకటయ్య, పెద్దిరెడ్డి సంజీవరెడ్డి(రాజు), శీలం జగన్ మోహన్ రెడ్డి, ఎదుల్ల రాములు, గాదేపాక రమేష్, కామిశెట్టి యాదయ్య (చత్రపతి) తదితరులు పాల్గొన్నారు.







నిప్పుల కొలిమి...

వారం రోజులుగా జిల్లాలో నమోదౌతున్న ఉష్ణోగ్రతలు

తేదీ	గరిష్టం	కనిష్టం
18.4.2024	43.0	25.0
17.4.2024	42.5	24.8
16.4.2024	41.5	24.4
15.4.2024	41.0	24.2
14.4.2024	40.0	24.0

- మండుతున్న ఎండలు
- అల్లాడుతున్న జనం
- రెండు రోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు
- మరో మూడు నుంచి ఐదు రోజులు ఇదే పరిస్థితి
- జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు

నవతెలంగాణ -మిర్యాలగూడ

ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది ఎండలు తీవ్రంగా ఉంటున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు గత మూడు రోజులుగా అత్యధిక ఉష్ణోగ్రతలు ఉమ్మడి జిల్లాలో నమోదు అవుతున్నాయి. తీవ్ర ఉష్ణోగ్రతలతో ఉమ్మడి నల్గొండ జిల్లా ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ఉదయం 7 గంటల నుండి ఎండ తీవ్రత కనిపిస్తుంది రాత్రి 8 గంటల వరకు కూడా వడగాలులు వీస్తుడడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు జనాలు ఇంటికే పరిమితమైతౌన్నారు. దీంతో రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు చిన్నారులు, మహిళలు, గర్భవతులు ఎండ వేడిమీ తట్టుకోలేక అల్లాడిపోతున్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉష్ణోగ్రతలు నమోదవుతుండంతో ప్రజల భయందోనలకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితులు మరో మూడు నుంచి ఐదు రోజులపాటు ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతుండడంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు. ఎండలను తట్టుకోలేక చల్లటి పానీయాల వైపు ప్రజలు పరుగులు పెడుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో కొబ్బరి బొండాలు, ఫ్రిజ్ నీళ్ల, నిమ్మకాయల గ్యాస్ నీళ్లు, పండ్ల రసాలు, పుచ్చకాయలు, తాటి ముంజలు తీసుకుంటూ ఉపశమనం పొందుతున్నారు.

బుధ, గురువారాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు

వేసవికాలం అంటే మే నెల... కానీ ఏప్రిల్ నెలలోనే భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. ముఖ్యంగా గత మూడు రోజుల నుండి ఉష్ణోగ్రతలు తీవ్రంగా నమోదవుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధికంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బుధవారం నిడమనూరులో అత్యధికంగా 44.8 డిగ్రీలు నమోదు కాగా నల్గొండ ఎస్పీ కార్యాలయం, నాంపల్లి సూర్యాపేట జిల్లాలోని మునగాలలో 44.7 డిగ్రీలు, యాదగిరిగుట్ట, దామరచర్ల మండలంలోని తిమ్మాపురం లో 44.6 డిగ్రీలు, మునుగోడు మండలంలోని గూడపూర్ మఠంపల్లి మండలంలోని పెదవీడు గ్రామాలలో 44.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గురువారం మరింత ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీనికి మించి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న ప్రజలు భయాందోళనకు గురవుతారని ఉద్దేశంతో వాతావరణ శాఖ అధికారులు ఉష్ణోగ్రతలు తక్కువ చేసి చూపిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.

నామినేషన్లు షురూ

- విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్
- ఈనెల 25వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 వరకు స్వీకరణ
- చిన్న తప్పున్నా తిరస్కరణే.. నిబంధనలు కఠినతరం
- తొలి రోజు 4 నామినేషన్లు దాఖలు

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



సార్వత్రిక ఎన్నికల సమరానికి ప్రధాన ఘట్టం గురువారం ప్రారంభం అయింది. ఉదయం 10గం టలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన గంట నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయింది. ఇందుకు నల్గొండ కలెక్టరేట్లో అధికారులు కావలిసిన ఏర్పా ట్లు చేశారు. నల్గొండ లోక్ సభ స్థానం పరిధి లో నల్లగొండ తో పాటు దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట మొత్తం 7 నియోజకవర్గాలు ఉన్నాయి. 17,22521 మంది ఓటర్లు ఉండగా 84 34 96 మంది పురుషులు, 87 88 56 మంది మహిళలు, 169 థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. కలెక్టరేట్ లో నామినేషన్లను జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హరిచందన దాసరి స్వీకరించారు. కలెక్టరేట్ పరిధిలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయగా 144 సెక్షన్ విధించారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 3గం. టల వరకు నామినేషన్లను స్వీకరించనుండగా హెల్ప్ లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, ప్రజలు కలెక్టరేట్ వెనుక భాగంలో ఉన్న రెండోగేట్ నుంచి రాకపోకలు సాగించేలా ఏర్పాటు చేశారు.

నీడలా నిఘా.. సహాయ కేంద్రం

కలెక్టరేట్లో నిఘాను తీవ్రతరం చేశారు. కలెక్టర్ చాంబర్ కారిడార్ తో పాటు సముదాయంలో సీసీ కెమె రాలు ఏర్పాటు చేశారు. నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు, పార్టీల వారికి సహకరించేందుకు ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రతీరోజు సాయంత్రం 3 గంటల తరువాత రోజువారీ నామినేషన్ వివరాలను ఈసీ వెల్లడించనుంది. నామినేషన్ దాఖలు చేసిన ప్రతీ అభ్యర్థి అఫిడవిట్ పత్రాలను 24గంటల్లోనే ఎలక్షన్ వెబ్సై ట్లో ప్రదర్శించనున్నారు. కలెక్టరేట్ నామినేషన్ల స్వీకరణ కేంద్రం కాగా 100 మీటర్ల పరిధి వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. ర్యాలీగా వచ్చే అభ్య ర్థులు కలెక్టర్ కార్యాలయానికి వంద మీటర్ల దూరం లోనే ర్యాలీని ఆపేయాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకోనున్నారు.

తొలి రోజు నామినేషన్లు..

తొలిరోజు 4 నామినేషన్లు దాఖలు అయ్యాయి. తొలి నామినేషన్ పత్రాన్ని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హరిచందన దాసరి కి అందజేశారు. రెండవ నామినేషన్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరపున బిజెపి రాష్ట్ర నాయకులు మాధగోని శ్రీనివాస్ గౌడ్, బండారు ప్రసాద్ తదితరులు నామినేషన్ దాఖలు చేశారు. అదేవిధంగా ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేయగా, సోషలిస్ట్ పార్టీ అభ్యర్థిగా ఆర్. సుభద్ర రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తొలి రోజు మొత్తం నలుగురు అభ్యర్థులు ఆరు సెట్ల నామినేషన్ లను దాఖలు చేశారు.

కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించండి



నాంపల్లి

- సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను గెలిపించండి
- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుపాలడుగు నాగార్జున

నవతెలంగాణ - నాంపల్లి

పార్లమెంటు ఎన్నికలలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున గురువారం మండలంలోని మేల్లవాయి గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ అవినీతికర కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో బీజేపీ 10 ఏండ్ల కాలంలో పెట్టుబడిదారులకు దేశాన్ని దోచిపెట్టిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించి విపరీతమైన ధరలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచిందని తెలిపారు. కాంగ్రెస్ రాష్ట్రంలో కోతి చేష్టలు మాని ప్రజా సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఆరు గ్యారెంటీలు అంటూ ఊదరగొడుతున్నారని ఈ రాష్ట్రం అభివృద్ధికి అవసరమైన ఎజెండా కాంగ్రెస్ వద్ద లేదని తెలిపారు.బీఆర్ఎస్ రాష్ట్రంలో నిరుద్యోగుల పొట్ట కొట్టిందని దోపిడీదారులకు బార్ల తలుపులు తెరిచి దోపిడీ అందినంత దోచేశారని అన్నారు. ఎన్నికల్లో ప్రజా సమస్యల కోసం నికరంగా నిలబడి పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, మేళ్లవాయి శాఖ కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యులు భాషపాక ముత్తిలింగం, కొమ్ము ముఖేష్, రాములు, వెంకటయ్య, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల



చండూరు

చండూరు : దేశంలో బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలపై నికరంగా ఉద్యమిస్తున్న పార్టీ సీపీఐ(ఎం) అని ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి నియోజవర్గం నుండి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. గురువారం మండల పరిధిలోని నేర్మట గ్రామంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటానికి కేంద్ర బిందువైన భువనగిరి నియోజకవర్గం నుండి పార్లమెంటులో ఎర్రజెండా ప్రాతినిథ్యం ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని బిజెపి మతోన్మాదాన్ని ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ నాయకులు ఈరటి వెంకన్న, నారపాక శంకరయ్య, బొమ్మరగోని యాదయ్య, బల్లెం స్వామి, బురుకల అంజయ్య గౌడ్, లక్ష్మమ్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

చిట్యాలటౌన్ : భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ చిట్యాల మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం జహంగీర్ గెలుపు కోరుతూ మండలంలోని సుంకనపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతాంగం కోసం, ఫిలాయిపల్లి కాలువ నిర్మాణం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా ధర్నాలు, నిరాహార దీక్షలు, ఉద్యమాలు, ప్రజా ప్రతినిధులపై ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించారన్నారు. ప్రజా వ్యతిరేక బీజేపీ, కాంగ్రెస్, టీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సుంకనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పంతంగి నరసింహచారి, కొసనం లింగారెడ్డి, చిట్టిప్రోలు జనమే జయ, కత్తుల నరసింహ, యాదయ్య బిక్షపతి, మల్లయ్య, శ్రీరాములు, ఐలయ్య ముత్యాలు పాల్గొన్నారు.



కమ్యూనిస్టు సిద్ధాంతాలకు ఆకర్షితులై సీపీఐ(ఎం)లో చేరికలు

నవతెలంగాణ -నకిరేకల్

కమ్యూనిస్టు పార్టీ ఆశయాలు సిద్ధాంతాలకు పార్టీ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారనిసీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పేర్కొన్నారు. గురువారం నకిరేకల్ పట్టణానికి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మెన్ ఒంటెపాక జమదగ్ని, ముషం అశోక్ సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరారు. ఆ పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇతర పార్టీల నుండి సీపీఐ(ఎం) పార్టీలోకి వచ్చిన వారికి తగిన గుర్తింపు ఇస్తున్నామన్నారు. అదే విధంగా పార్టీలో చేరిన వారు ప్రజలకు సేవ చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. అనంతరం వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ ,నాయకులు సకుంట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ ,ఏర్పుల తాజేశ్వర్, పట్టేది కృష్ణయ్య ,పుట్ట ముత్తి రాములు పాల్గొన్నారు.

సైలాబ్ నాయక్ నోరు అదుపులో పెట్టుకో..!

- భాస్కర్ రావు పై వ్యక్తిగత దూషణలు సరికావు
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలు



నవతెలంగాణ- మిర్యాలగూడ

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కరరావుల పై కాంగ్రెస్ నాయకులు సైలాబ్ నాయక్ వ్యక్తిగత దూషణలు, నిరోధరణమైన ఆరోపణలు చేయడం పట్ల బీఆర్ఎస్ నేతలు ఖండించారు. గురువారం మిర్యాలగూడలోని ఆ పార్టీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ బైరం సంపత్ ఎంపీపీ బాలాజీ నాయక్, నాయకులు కుందూరు వీర కోటిరెడ్డి, హాతీరం నాయక్, ప్రకాష్ నాయక్ రవీందర్ నాయక్ లు మాట్లాడుతూ భాస్కరావును విమర్శించే స్థాయి సైలాబ్ నాయక్ కు లేదన్నారు. ఆయన ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీలో ఉంటారని విమర్శించారు. 2019లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన సైలాబ్ నాయక్ ఏం ఆశించి బీఆర్ఎస్ పార్టీలో చేరారో చెప్పాలని ప్రశ్నించారు. సైలాబ్ నాయక్ తండ్రి రాగ్యా నాయక్ పై ఉన్న గౌరవంతో ఆ కుటుంబానికి గౌరవిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలో సైలాబ్ నాయక్ భాస్కర్ రావు ఏం తక్కువ చేశారో చెప్పాలన్నారు. పార్టీలో చేరగానే ఆ కుటుంబానికి ఎంపీపీ పదవి ఇచ్చారని, 5 కోట్ల పనులు కూడా కేటాయించారని చెప్పారు. భాస్కర్ రావు చొరవతోనే హైదరాబాదులో ఎమ్మెల్యే కేటాయించారని, తన తమ్ముడిని అదనపు కలెక్టర్‌గా పదోన్నతి కల్పించారని తెలిపారు. దామరచర్ల మండలంలో వైన్స్ సిండికేట్ లో 40 లక్షల రూపాయలు సైలాబ్ నాయక్ తీసుకున్నాడని ఆరోపించారు. తన చేతిలో లేని కార్పొరేషన్ పదవి ఇప్పించాలని భాస్కర్ రావు పై ఒత్తిడి తీసుకువచ్చారని, అయినప్పటికీ భాస్కర్ రావు కేటీఆర్ తో పలుమార్లు సైలాబ్ నాయక్ పేరు సూచించారని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి అడ్డగోలుగా మాట్లాడటం సరికాదన్నారు. భాస్కర్ రావు పై చేసిన ఆరోపణలు రుజువు చేస్తే భాస్కరరావు రాజకీయ సన్యాసం తీసుకుంటారని సవాల్ విసిరారు. భాస్కర్ రావు పై వ్యక్తిగత దూషణలు, నిరాదరణమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో లావూరి శ్రీను నాయక్, పున్నా నాయక్, ప్రకాష్ నాయక్, సచిన్ నాయక్, వినోద్ నాయక్, దస్రు నాయక్, కుర్ర శ్రీను నాయక్, పాచు నాయక్, వీర నాయక్, లింగా నాయక్, పిన్న బోయిన శ్రీనివాస్ యాదవ్ ఫయాజ్, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

బాలికపై లైంగికదాడి కేసులో ... నిందితునికి 20 ఏండ్ల సాధారణ జైలు

- బాధితురాలికి 10లక్షల నష్టపరిహారం చెల్లించాలని తీర్పు
- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ -నల్గొండ టౌన్



బాలికపై లైంగికదాడి కేసులో నిందితుడికి 20ఏండ్ల సాధారణ జైలు ,బాధితురాలికి 10 లక్షల నష్ట పరిహారం చెల్లించాలనిగురువారం జడ్జి బి.తిరుపతి తీర్పు ఇచ్చారని ఎస్పీ చందనా దీప్తి తెలిపారు.వివరాల్లోకి వెళితే.. నాగర్ కర్నూల్ జిల్లా కి చెందిన వినోద్ ఆయుర్వేద మందులు అమ్ముకుంటూ డిండి మండలానికి చెందిన 9 వ తరగతి చదువుతున్న బాలికకు మాయ మాటలు చెప్పి ప్రేమ పేరుతో లైంగికదాడి చేశాడు. బాధిత బాలిక తండ్రి పిర్యాదు మేరకు నిందితుని పైన కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ఆధారాలు కోర్టుకి సమర్పించగా విచారణ అనంతరం నిందితుడికి 20 ఏండ్ల సాధారణ జైలు శిక్ష, బాధిత బాలికకు 10 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని తీర్పు చ్చారు. ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుని శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ పి.పరశరాములు, ప్రస్తుత ఎస్సై రాజు, పీసీలు వెంకట్ రెడ్డి, జైరామ్ నాయక్, కృష్ణా, లైసెనింగ్ ఆఫీసర్స్ పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను ఎస్పీ అబినందించారు.

జిల్లా వ్యయ పరిశీలకులుగా కళ్యాణ్ కుమార్ దాస్

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్



లోక సభ ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం నల్గొండ జిల్లాకు వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ 2012 బ్యాచ్ కి చెందిన కళ్యాణ్ కుమార్ దాస్ ను నియమించింది. ఈ మేరకు గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రానికి రాగా, ఆర్ అండ్ బి అతిథి గృహంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ పూలబోకేతో స్వాగతం పలికారు. వీరు లోకసభ ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లా వ్యయపరిశీలకులుగా వ్యవహరిస్తారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఆఫీసు ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహంలో అధికారిక సెల్ ఫోన్ నెంబర్ 8121446758 లో అందుబాటులో ఉంటారని జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరి చందన తెలిపారు.



ఓటు హక్కు అవగాహనా కార్యక్రమంలో రసాభాస

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

నాగార్జునసాగర్‌లో ఓటు హక్కుపై అవగాహన కల్పించే కార్యక్రమంలో గురువారం రసాభాస నెలకొంది. మహిళల సంఘాలకు రుణాలు , రుణమాఫీ చేస్తామని మాట్లాడడానికి రావాల్సిందిగా మహిళ సంఘాల లీడర్ల ద్వారా మహిళా సంఘాల సభ్యులను సమావేశానికి పిలిపించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ కూడా హాజరౌతున్నారని సంఘాలకు పిలుపునివ్వడంరో హాజరైన మహిళ సంఘాల సభ్యలకు అనంతరం మెప్మా డైరెక్టర్ కరుణాకర్ రుణాలు,రుణమాఫీ పై కాకుండా ఓటు హక్కు పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం రుణాలు ఇస్తామని, రుణ మాఫీ పై మాట్లాడతామని రమ్మని చెప్పి ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం ఏమిటని మహిళలు అసహనానికి గురై నిందిస్తూ సమావేశం నుండి వెళ్లిపోయారు.మెప్మా డైరెక్టర్ కరుణాకర్ మాట్లాడుతుండగానే జనం లేచి వెళ్లిపోవడంతో నందికొండ మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడకుండానే సమావేశాన్ని ముగించేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలిరండి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి

నవతెలంగాణ -నూతనకల్

నేడు భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించే భువనగిరి పార్లమెంట్ నామినేషన్ కార్యక్రమాన్ని కి మండల పరిధిలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలు నాయకులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మతోన్మాద, బిజెపిని ఓడించి ప్రశ్నించే గొంతుక ప్రజా సమస్యల పై పోరాడే జహంగీర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

డీజేలకు అనుమతి లేదు: సీఐ చరమంద రాజు

నవతెలంగాణ-హుజూర్ నగర్



హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో డీజే వాహనాలకు, మైకుల వాడకానికి ఎలాంటి అనుమతులు లేవని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున డీజే వాహనాలకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఒకవేళ ఎవరైనా ఉపయోగించదలుచుకుంటే ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసు నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. బుధవారం రాత్రి అనుమతులు లేకుండా డీజే వాహనాన్ని వాడి న్యూసెన్స్ కలిగించినందుకు ఆ వాహనాన్ని పట్టుకొని డ్రైవర్ గండు మహేష్ ఓనర్ గండు నరేష్‌లపై హుజూర్ నగర్ ఎస్సై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

సాయుధ పోరాట అమరవీరుల వారసుడు జహంగీర్‌ను గెలిపించండి

- పోరు గడ్డలో సీపీఐ(ఎం) గెలుపు ఖాయం
- సీపీఐ(ఎం), కాంగ్రెస్ మధ్యనే పోటీ
- విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి
- కేంద్రంలోని బీజేపీని అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై ఓడించాలి
- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి



నవతెలంగాణ- తిరుమలగిరి

తెలంగాణరైతాంగ సాయుధ పోరాట అమరవీరుల వారసుడైన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం పట్టణ కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులైన రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట నరసింహారెడ్డి, తొట్ల మల్సూర్, బొడ్డు గంగులు, పోరెల్ల దాసు, ఏశ బోయిన ఎల్లప్ప వారసుడుగా పోరాటాల పురిటి గడ్డైన ఉమ్మడి నల్గొండ జిల్లా భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా సీపీఐ(ఎం) చెందిన ఎండి.జహంగీర్ పోటీ చేస్తున్నారని అన్నారు. త్యాగాలకు పునీతమైన తుంగతుర్తి నియోజకవర్గంలోఅధిక మెజార్టీని తీసుకురావాలని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశము ఐక్యంగా ముందుకు పోతుందని ప్రజల మధ్యన ఐక్యత పెరుగుతుందని ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ బీజేపీ ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వ రంగం కాపాడాలంటే దేశంలో బీజేపీని ఓడించాలని తెలియజేశారు. బీజేపీఅధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో దళితులు గిరిజనులు మహిళలు అనేక దాడులకు గురవుతున్నారని వారి పైన హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు.బిజెపి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా విపరీతమైన ధరలు పెరిగి నిత్యవసర ధరలు సామాన్య ప్రజలు కొని తినే పరిస్థితిలో లేరని రోజుకు ఆకలి దారిద్రం పెరిగిపోతుందని ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిందని అన్నారు. దీనితో రైతులు గ్రామాలలో వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు పెరిగాయని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అవినీతి చేసిన వారు బిజెపిలో చేరితే నీతిమంతులు అవుతున్నారని ఇది ఎట్లా కరెక్ట్ అని వారు ప్రశ్నించారు. మరో పక్క ప్రశ్నించు వారిని ఎదిరించే వారిని హక్కులను అడిగే వారిని నిర్బంధాలు మోస్తూ వారి మీద తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతుల గురి చేస్తూ జైల్లో పెడుతున్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో సీపీఐ(ఎం),కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ ఉంటుందన్నారు.

ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపిని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఒకటై ఓడించాలని దేశంలో సీపీఐ(ఎం)ను గెలిపించాలని ప్రజలను కోరారు.బోనగిరి పార్లమెంటు పోటీ చేసిన కాంగ్రెస్ ,బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు విలువలు లేవని వారు ఏనాడు కూడా ప్రజల పక్షాన పోరాటాలుచేయలేదని ఆరోపించారు. ప్రధానంగా వారి ఆస్తులను కాపాడుకోవడానికి వారి దగ్గర ఉన్న డబ్బులను వెదజల్లి గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం పార్టీగా అనేక ఉద్యమాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభివృద్ధితో పాటు భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామని అన్నారు.సాగు, తాగునీరు, విద్య,వైద్య,ఉపాధి,మూసీ జల కాలుష్యం నివారించాలని పాదయాత్రలు ధర్నాలు పికటింగులు అనేక ఉద్యమాలు కొనసాగించి ప్రజల పక్షాన నిలబడి నేటికీ ఉద్యమాలకు కొనసాగిస్తున్నామని తెలియజేశారు.

ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజకవర్గం పై సమగ్ర అవగాహనతో జహంగీర్ ఉన్నారని అన్నారు.అన్ని రంగాల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో ప్రజల పక్షాన ప్రశ్నించాలంటే ప్రజల పక్షాన పోరాడే జహంగీర్ కు ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరులసమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు, కోట గోపి, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,కొప్పుల రజిత,సిపిఎం తిరుమలగిరి అర్వపల్లి మండల కార్యదర్శి లు గుమ్మడవెల్లి ఉప్పలయ్య, వజ్జా శ్రీనివాస్, నాయకులు కడారి లింగయ్య,వనం సోమయ్య,దేవరకొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



రాజకీయాలపై చిత్రం తీయడం అభినందనయం

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

సమకాలిన రాజకీయాలపై, విశ్లేషణాత్మకమైన వెబ్ సినిమా నాయకుడు నిర్మించడం అభినందనీయమని నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో ప్రస్తుత రాజకీయాలపై నిర్మాతలు రోడ్డవేని శ్రీనివాస్, బుడిగం లికిత్ కుమార్, పూజిత్ కుమార్, దర్శకులు, సాయి నిఖిల్‌లు, నిర్మించిన వ్యవస్థ రెండవ భాగం షార్ట్ ఫిలింను మాజీ హెూం మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావుతో కలిసి వారు ప్రారంభించి మాట్లాడారు. కోదాడ ప్రాంతానికి చెందిన కళాకారులు సందేశాత్మకమైన చిత్రాలను నిర్మిస్తూ ప్రజలందరి ఆదరాబిమానాలు పొందడం పట్ల చిత్ర బృందం యూనిట్ సభ్యులను వారు ప్రత్యేకంగా అభినందించారు. వ్యవస్థ మొదటి వెబ్ సినిమా విజయం సాధించడంతో.. వ్యవస్థ రెండో భాగం వెబ్ సినిమా నాయకుడు నిర్మించినట్లు చిత్ర యూనిట్ విభాగం తెలిపారు.కాగా ఈ షార్ట్ ఫిలిం లో కోదాడకు చెందిన బుడిగం నరేష్, దేవరకొండ రమేష్, గుండపునేని ప్రభాకర్ రావు,ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, అఖిల్, పుల్లారావు, శరత్, కమతం. వెంకటయ్య, సత్యనారాయణ లు నటులుగా నటించారు సాయి శ్రీనివాస్ ఈ చిత్రానికి కెమెరామెన్ గా పనిచేశారు. ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిలిం కి సంబంధించిన యూనిట్ సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి



విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి నిర్వహించిన ఆత్మీయ సన్మాన సమావేశం అనంతరం మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ సమస్యలు ప్రధానంగా హెల్త్ కార్డులతో 100 శాతం వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించే విధంగా కృషి చేస్తామన్నారు. విశ్రాంత ఉద్యోగుల వైద్యం విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, విద్యాసంస్థల కు కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను తమ దృష్టికి తేవాలన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రిగా సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులన్నింటినీ నూరు శాతం పనిచేసే విధంగా పునరుద్ధరిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మంత్రి జానారెడ్డి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి రఘువీర్ రెడ్డి, మాట్లాడుతూ తప్పకుండా విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెల సీతారామయ్య తమ సంఘం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీరా రెడ్డికి పూర్తి మద్దతునిస్తుందని వెల్లడించారు పలు సంఘ సమస్యలను మంత్రి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో నాగార్జునసాగర్ ఎంఎల్ఏ కుందూరు వీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావేల సీతారామయ్య, జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి అమృత రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, మాజీ డిసిసిబి అధ్యక్షులు పాండురంగారావు, పలు మండలాల విశ్రాంత ఉద్యోగుల సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.



గడ్డికి రోజురోజుకు పెరుగుతున్న గిరాకీ

నవతెలంగాణ-చిలుకూరు

వర్షాబావ పరిస్థితులతో ఈ సంవత్సరం ప్రతికూల వాతావరణం అనుకూలించకపోవడంతో నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ ద్వారా సాగునీరు ఇవ్వకపోవడంతో రైతులు బోర్ల బావుల సహాయంతో వారి సేద్యాన్ని చేయడంతో ఎడమ కాలువ కింద కనీసం 40 శాతం వరి పండించకపోవడంతో మరోపక్క కిష్టపట్టే ప్రాంతంలో రైతులు ఎక్కువగా పత్తి మిరప సాగుకు మక్కువ చూపడంతో యాసంగిలో రైతులు బోర్ల బావుల ద్వారా వేసిన వరి పంటలు పూర్తిగా ఎండిపోవడంతో వర్షాలు లేకపోవడం ఎండలు ఎక్కువగా ఉండడం వలన పశువులకు పచ్చికమేత దొరకకపోవడం వరిగడ్డికి రోజురోజుకు గిరాకీ పెరుగుతున్నది. జనవరిలో ఒక గడ్డిమోపు ధర 90 రూపాయలు ఉండగా ఫిబ్రవరి మార్చిలో 120 రూపాయలు అమ్మగా ప్రస్తుతం 150 రూపాయలుగా ధర పలుకుతున్నది. అయినప్పటికీ గడ్డి దొరకకపోవడంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక రానున్న రోజులలో ఆగస్టు సెప్టెంబర్ నెలలో తమ పశువులకు వరిగడ్డి దొరుకుతుందా లేదా అనే మనోవేదనలో పడ్డారు ప్రభుత్వం ప్రజాప్రతినిధులు స్పందించి పాడి రైతుల పశువులకు మేలు జరిగే విధంగా చర్యలు రూపొందించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్‌కు రామరాజు రాజీనామా

నవతెలంగాణ-మునగాల

మండలంలోని ఆకుపాముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లిక్కి రామరాజు యాదవ్ గురువారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డికి రాజీనామా పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఏకపక్ష నిర్ణయాలు తనకు ఎంతగానో బాధ కలిగించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకుపాముల గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి కొత్త వారిని చేర్చుకునే విషయంపై పార్టీ గ్రామ శాఖను సంప్రదించక పోవటం ఏమిటని ప్రశ్నించారు. అందుకు తనకు ఎంతో బాధ కలిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి చేసిన తమను నిర్లక్ష్యం చేయటం దారుణమన్నారు. గ్రామంలో ని ప్రముఖులకు తెలియ కుండా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్ష పదవికి ఆకుపాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి పదవికి. ఆకుపాముల గ్రామ బూత్ లెవెల్ ఏజెంట్. కాంగ్రెస్ పార్టీ ప్రా థమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈవీఎంల తరలింపు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్



నవతెలంగాణ -సూర్యాపేటకలెక్టరేట్

లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో మొదటి ర్యాండమైజేషన్ తదుపరి ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఈవీఎం లను పోలీస్ బందోబస్తు మధ్య వాహనాల్లో తరలించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ఆవరణలో గల గోదాం లో ఈవీఎం తరలింపు ప్రక్రియను జిల్లా ఎస్.పి రాహుల్ హెగ్డే, అదనపు కలెక్టర్లు సి.హెచ్. ప్రియాంక, బి.ఎస్. లతలతో కలసి పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రెజర్వ్ 25 శాతం తో బి.యు లు 1500, సి.యు లు 1500, అలాగే 40 శాతం రిజర్వ్ తో 1680 వి.వి ప్యాడ్ లు అసెంబ్లీ సెగ్మెంట్ల ఏ. ఆర్.ఓ ల ఆధ్వర్యంలో పోలీస్ భద్రత నడుమ వాహనాల్లో తరలించడం జరిగిందని అలాగే ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల స్టాంగ్ రూమ్ లో భద్రతా తదుపరి రెండో ర్యాండమైజేషన్ నిర్వహణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ లు సూర్యాపేట వేణు మాధవ్, కోదాడ సూర్యనారాయణ, హుజూర్ నగర్ శ్రీనివాస్ , ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, తహశీల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ గూండాలను శిక్షించాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ కుమార్

నవతెలంగాణ -సూర్యాపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో విద్యార్థులపై దాడి చేసిన ఏబీవీపీ గుండాలను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు 100 మంది మతోన్మాద మూకలు విద్యార్థులపై దాడి చేశారని పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం పీడబ్ల్యూడీ విద్యార్థిపై దాడి చేసిన ఏబీవీపీ దాడి చేయలేదని అబద్ధాలు ప్రచారం చేసిందని విమర్శించారు. ఏబీవీపీ అబద్ధాలను ఎస్ఎఫ్ఐ సాక్ష్యాలతో సహా నిరూపించిందని తెలిపారు. కావాలనే దివ్యాంగ విద్యార్థిపై దాడి చేసిందని నిరూపించడంతో విద్యార్థులలో స్థానం కోల్పోయిన ఏబీవీపీ మళ్ళీ దాడికి ప్లాన్ చేసి అర్ధరాత్రి హస్టల్స్ లో దూరి దాడికి పాల్పడిందని ఆరోపించారు. దాడి చేయకుండా అడ్డుకున్న యూనియన్ అధ్యక్షుడు అతీక్, ఎస్ఎఫ్ఐ యూనిట్ కార్యదర్శి కృపాజార్జ్ ,మరో 20 మంది విద్యార్థులపై దారుణంగా భౌతిక దాడికి పాల్పడ్డారని విమర్శించారు.అమ్మాయిలను సైతం జుట్టు పట్టుకుని ఈడ్చి దాడిచేసి గాయపర్చారని మండిపడ్డారు. గాయాల పాలైన విద్యార్థులను అంబులెన్స్ ద్వారా హెల్త్ సెంటర్ కు తరలిస్తుంటే అంబులెన్స్ హస్పిటల్ వెళ్ళకుండా అడ్డుకోని అంబులెన్స్ లోని వారిపై దాడికి పాల్పడే ప్రయత్నం చేశారని విమర్శించారు. .ప్రశాంతంగా భిన్న అభిప్రాయాలను స్వేచ్చగా వ్యక్తం చేసే హెచ్‌సియు. క్యాంపస్ లో విద్వేషాలు, దాడులు చేసే సంస్కృతిని ఏబీవీపీ తీసుకుని వస్తుందన్నారు. దాడి చేసిన గుండాలను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సుమన్, లక్ష్మణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తి మోడీనీ చిత్తుగా ఓడించాలి

- కమ్యూనిస్టులు కలిసి రావడం అభినందనీయం
- ఎంపీగా పార్లమెంటులో బీజేపీని గడగడలాడించా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-కోదాడరూరల్

మతోన్మాద శక్తి మోడీనీ చిత్తుగా ఓడించాలని, పార్లమెంటులో మీ గొంతు వినిపించాలంటే రఘువీరారెడ్డిని గెలిపించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని డేగ బాబు ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల నల్గొండ పార్లమెంట్ ఎన్నికల సన్నహక సమావేశంలో ఆయన ప్రసంగించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ మతతత్వ ఫాసిస్టు విధానాలకు గుణపాఠం చెప్పి చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. భారతదేశంలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని రికార్డు స్థాయి మెజార్టీలో గెలిపించాలన్నారు .అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ అభ్యర్థి పద్మావతిని రికార్డు మెజార్టీతో గెలిపించారని కార్యకర్తలకు నాయకులకు రుణపడి ఉంటామన్నారు. తాను ఎంపీగా పార్లమెంటులో నల్లగొండ ప్రజల గొంతు వినిపించానన్నారు. హైవే కోసం, రైల్వే కోసం, ధాన్యం కొనుగోళ్ల కోసం, పార్లమెంటులో బాని వినిపించి మోడీ ప్రభుత్వాన్ని గడగలరాడించానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కమ్యూనిస్టులు కలిసి రావడం అభినందనీయమన్నారు. రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపిగా గెలిపిస్తే నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. పార్లమెంటులో నల్లగొండ ప్రజల గొంతుకనవుతానన్నారు. ఎమ్మెల్యే పద్మావతి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ రావాలన్నారు. మాజీ మంత్రి జానారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు కమ్యూనిస్టు నాయకులు గన్న చంద్రశేఖర్ బెజవాడ వెంకటేశ్వర్లు ,నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కాగా నియోజకవర్గ వ్యాప్తంగా భారీ స్థాయిలో కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. మంత్రి ఉత్తమ్ మాట్లాడుతున్నంత సేపు కార్యకర్తలు చప్పట్లతో సభా ప్రాంగణంలో మారుమోగించారు. ఈ సమావేశంలో టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, సీనియర్ నాయకులు బాబు, ముత్తవరపు పాండురంగారావు, జడ్పిటిసి కృష్ణకుమారి ,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు, పలు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



సైదులు మరణం పార్టీకి తీరనిలోటు

నవతెలంగాణ-మునగాల

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రాయి సైదులు(76) మరణం పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చందా చంద్రయ్య అన్నారు. గురువారం నేలమర్రిలో రాయి సైదులు భౌతికాయంపై ఎర్రజెండా కప్పి విప్లవ జోహార్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదులు చిన్నతనము నుండే ఎర్రజెండా నాయకత్వన జరిగిన ప్రజా పోరాటాల్లో చురుకైన కార్యకర్తగా పనిచేశారని కొనియాడారు. సైదులుకు ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సైదులుకు విప్లవ జోహార్లు అర్పిస్తూ పలు వురు నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, దేశి రెడ్డి స్టాలిన్ రెడ్డి,మామిడి గోపయ్య, పా ర్టీ గ్రామ శాఖ కన్వీనర్ బట్టిపల్లి ఉపేం దర్,శాఖ కార్యదర్శులు బచ్చలకూర సుధాకర్,జలగం జీడయ్య, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూర సికిందర్, బి. గోవర్ధన్, కె రాములు,ఆర్ వెంకటరత్నం, బి గురవయ్య, ఆర్ రాజ శేఖర్, ఆర్ నాగేశ్వరరావు, ఆర్ శ్రీను, వి నరసయ్య కె ప్రభాకర్, పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-డెస్క్

గ్రామ పంచాయతి కార్మికులు పెండింగ్ వేతనాలు వెంటనే మంజూరి చెయ్యాలని సీఐటీయూ జిల్లా నాయకులు యస్‌కె యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గురువారం గరిడేపల్లి మండల కేంద్రంలోని యం యస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. గత 7 8 నెలలుగా జీపీ కార్మికుల వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడ్తున్నారన్నారు. చాలి చాలని వేతనలతో జీవితాన్ని గడుపుతున్నారని అందులో వేతనాలు సకాలంలో రాక పూట గడవక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది అని కాబట్టి ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి వారి సమస్యలు పరిష్కారం చెయ్యాలి అని కోరుతున్నట్లు తెలిపారు. అంతే కాకా ఎండాకాలం లో నాలుగు గంటలు రెస్ట్ ఇవ్వాలి అని ఎండలు ఎక్కువగా ఉన్నందు వలన కార్మికులకు ఎండ దెబ్బ తగిలే అవకాశం ఉంది అని ప్రభుత్వం వారికీ రాక్షణ కల్పించాలని కోరారు.

ఎన్నికల పోలింగ్ కేంద్రం(170)లో మార్పు ను ఓటర్లు గమనించాలి

నవ తెలంగాణ -నూతనకల్

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో నిర్వహించే పోలింగ్ కేంద్రం (170)ని గ్రామపంచాయతీ కార్యాలయం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి గదికి పోలింగ్ కేంద్రాన్ని మార్చినట్లు తహసిల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.గురువారం విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రములో మార్పు జిల్లా కలెక్టర్ ప్రతిపాదనల ద్వారా ఎలక్షన్ కమిషన్ చే ఆమోదించబడి మార్చబడినట్లు వారు తెలిపారు.ఈ విషయాన్ని పోలింగ్ కేంద్రంలోని ఓటర్లందరూ గమనించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

21న నిత్యఅన్నదాన సత్రం నూతన భవనం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

మండలంలోని సురేంద్రపురిలో యాదగిరిగుట్ట సమీపంలో వాసవి నిత్య అన్నదాన సత్రము వృద్ధాశ్రమము ట్రస్ట్ నూతన భవన ఈనెల 21న ఆదివారం త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ సమి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు అయితరాములు ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన భవనంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్టాపనతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిత్యాన్న సత్రానికి గౌరవ అధ్యక్షులుగా కుంద ప్రతిభ వ్యవహరించనున్నారు. యాదాద్రి, సురేంద్రపురికి వచ్చే భక్తులకు ఈ భవనం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు మంచాల ప్రభాకర్ పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని వనపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు మరియు కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు, థైరాయిడ్ చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు చూసి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, దస్తగిరి, రంజిత, రమ్య, సౌమ్య భాగ్యశ్రీ, బాబు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పరిరక్షణకు జహంగీర్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-భువనగిరి



సీపీఐ(ఎం) పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్న మోడీ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చట్ట పరిరక్షణ కోసం పోరాడుతున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి యండి. జహంగీర్‌ని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పాలడుగు భాస్కర్, నర్సింహ్మా పిలుపునిచ్చానారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని పెంచికల్ పహాడ్, అనాజీపురం గ్రామాలలో సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి యండి.జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెంచికల్ పహాడ్ గ్రామంలో పని చేస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలు తెలుసుకున్న అనంతరం భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న పరిస్థితి ఉన్నదని విమర్శించారు. అనాడు వామపక్షాలు, ప్రజా సంఘాలు పోరాడి సాధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ నిరుపేదలకు, వ్యవసాయ కూలీలకు ఉపాధికి ఉపయోగపడుతూ రెండు పూటల తిండి తినడానికి ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ పేదలు వ్యవసాయ కూలీలు గౌరవంగా జీవించడానికి ఉపాధి హామీ పనులు తోడ్పడుతున్నాయని అన్నారు. నేడు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర కోణం నుండి ప్రతి బడ్జెట్లో నిధులు తగ్గిస్తుందన్నారు. కార్మికుల పైన అనేక భారాలు మోపుతూ చట్టంలో ఉన్న సౌకర్యాలు అన్నింటినీ ఎత్తివేస్తున్నదని మొత్తమే చట్టం లేకుండా చేయాలనే ఆలోచనలో బీజేపీ ఉన్నదన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించకపోతే ఉపాధి చట్టం ఉండదని పేదలందరూ ఐక్యంగా బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మరోపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ పేదల పైన భారాలను మోపుతున్నదని కార్మిక చట్టాలను కాలరాస్తూ పనివారాన్ని పెంచుతూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న పరిస్థితి ఉన్నదని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో బిజెపితో పాటు కాంగ్రెస్, బిఆర్ఎస్ పూర్తిగా విఫలమయ్యాయన్నారు. అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ప్రజా ఉద్యమాల సారధి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగిర్ ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జే. వెంకటేష్, కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, కమిటీ సభ్యులు సిలువేరు ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం, నాయకులు బిక్షపతి బాలయ్య, స్వామి, బాలరాజు, శ్రీకాంత్, వెంకటేశు, రఫీక్ పాల్గొన్నారు.

నేడు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ నామినేషన్

- రైల్వే స్టేషన్ నుండి ఏఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ
- అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్ షో, ఏఆర్ గార్డెన్ లో సభ
- హాజరుకానున్న బివి రాఘవులు, తమ్మినేని, చెరుపల్లి

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ ఏప్రిల్ 19న శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చెయ్యనున్నారని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్ చెరుపల్లి సీతారాములు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ సందర్భంగా ఉదయము 10 గంటలకు భువనగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ నుండి ఏఆర్ గార్డెన్ వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. భువనగిరి అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్ షో, అనంతరం ఏఆర్ గార్డెన్‌లో నామినేషన్ సభ ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ సందర్భంగా నిర్వహించే రోడ్ షోకు సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. సభ ర్యాలీ సుమారు 5,000 మందితో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ర్యాలీ విజయవంతం కోసం జన సమీకరణ, రోడ్ షో, మంచినీటి సౌకర్యం, సభ ఏర్పాట్లుపై ప్రత్యేక కమిటీలు వేశామని తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కవరేజ్‌కు రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలు స్వచ్ఛందంగా ర్యాలీలో పాల్గొని రోడ్‌షోసభను విజయవంతం చేయాలని సీతారాములు విజ్ఞప్తి చేశారు.

ప్రమాదపుటంచుల్లో గ్రామాలు

నవతెలంగాణ-మోటకొండూర్

మండలంలోని కాటపెల్లి గ్రామంలో కరెంట్ తీగలు చేతులకు అందేంత ఎత్తులో ప్రమాదకర స్థితుల్లో ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల జనాలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామస్థులు ఎన్నిసార్లు విన్నవించినా అధికారుల చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. తమకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.

నామినేషన్ ర్యాలీని జయప్రదం చేయండి

నవతెలంగాణ-వలిగొండరూరల్



సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మామిడి వెంకట్ రెడ్డి, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. గురువారం వలిగొండ గ్రామపంచాయతీ పరిధిలోని చింతబాయి వద్ద సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ ప్రచారం నిర్వహించారు. నేడు పార్లమెంటు ఎన్నికల్లో పేదల కోసం రైతుల కోసం కూలీల కోసం పోరాడే అభ్యర్థిగా జహంగీర్ ముందుకు వచ్చారని అన్నారు. ఒక పేదవాడికి కోటీశ్వరులకు మధ్యన ఈ ఎన్నికల సమరం జరుగుతుందని ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. పేదల కోసం,రైతుల కోసం, కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు నడిపే జహంగీర్ కు అవకాశం ఇచ్చి ఎన్నికల్లో ఎంపీగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, అంజిరెడ్డి, నర్సింహ, యాదయ్య పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల యాజమాన్యాలపై విచారణ చేపట్టాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్

నవతెలంగాణ-భువనగిరి



రైతులను వేధిస్తున్న రైస్ మిల్లర్ల యజమాన్యాలపై వారు తగ్గిస్తున్న ధరపై విచారణ జరపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేశాల అశోక్ డిమాండ్ చేశారు. గురువారం భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ మండల పట్టణ సమితుల ఆధ్వర్యంలో నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో రైతులు లక్షలాది ఎకరాలలో వరి ధాన్యం పండించారని వరి కోతలు పూర్తిచేసి వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు మార్కెట్లకు తీసుకువస్తున్నారని రైతులు పండించిన వరి ధాన్యం ఏ గ్రేడ్ ధాన్యానికి బదులు బి గ్రేడ్ కింద ధర తగ్గింపు చేసి జిల్లాలో గల రైస్ మిల్లర్ల యజమానులు రైతులను వేధిస్తున్నారని అన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భువనగిరిపట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ సహాయ కార్యదర్శి చింతల మల్లేష్ మండల కౌన్సిల్ సభ్యులు దాసరి లక్ష్మయ్య కోట శంకర్ మరియు చిక్క నరసయ్య పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన మంచాల వీరేశం

నవతెలంగాణ-రాజాపేట

కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు మంచాల వీరేశం సొంతగూటికి చేరారు. గురువారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, రాష్ట్ర కిసాన్ కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాయకులు కేదారి, గౌర బక్కయ్య, అంకతి రమేష్, కలకుంట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో మహిళ మృతి



నవతెలంగాణ-రాజాపేట

మండలం కాల్వపల్లి గ్రామం చెందిన కాకర్ల చంద్రకళ (55) బుధవారం సాయంత్రం విద్యుత్తు షాక్‌కు గురై మృతి చెందింది. సరిగా లేని ఇంట్లోని కరెంటు మోటార్ వైరు ముట్టుకోవడంతో విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భర్త ఐలయ్య, గ్రామస్తుల సమాచారం మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి సాయం



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన కాకల్ల చంద్రకళ కుటుంబానికి గురువారం ఇంజ నరేష్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం పాండు, ఇంజ శ్రీరాములు, చేర్యాల నాగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్,ఇంజ స్టీవేన్, కాకల్ల శ్రీకాంత్, కాకల్ల స్వామి, కళ్ళెం రామస్వామి, ఇంజ మహేష్, చేక్రాల బాబు,పేంట శ్రీను,పీల్లలమార్రి, అంజయ్య, ఇంజ నానీ, జేయంత్, ఇంజ కర్నాకర్, పవన్, కార్తీక్, ఆజిత్, సంజయ్ ఉన్నారు.

మొదటి రోజు మూడు నామినేషన్లు

- ఈ నెల 25వ తేది వరకు ఉన్న గడువు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్ల పర్వం మొదలైంది. గురువారం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారు. మొదటి రోజు ప్రజావాణి పార్టీ అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు రెండు సెట్లు, స్వతంత్ర అభ్యర్థిగా బేతి నరేందర్ ఒక సెట్, మర్రి స్వామి స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తమ నామినేషన్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగేకు అందజేశారు. మొదటి రోజు మూడు నామినేషన్ రాగా ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లు వేసేందుకు గడువు ఉంది. శుక్రవారం రోజు జాతీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు వేయనున్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి మొదటి రోజు మొత్తం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జెండగే తెలిపారు.



ఇబ్బందిపడ్డ జర్నలిస్టులు..

నామినేషన్ ప్రక్రియాలో బాగంగా కవరేజ్ కోసం వచ్చిన జర్నలిస్టులు తీవ్ర అసౌకర్యానికి గురైయ్యారు. ఎండల తీవ్రత ఎక్కువ కావడంతో రోడ్లపైనే నిరీక్షించాల్సి వచ్చింది. వంద మీటర్ల దూరంలో టెంటు వేయాలని అధికారులను కోరినప్పటికి వారు స్పందించకపోవడంతో కనీసం త్రాగు నీరు లేకపోవడంతో కొనుగోలు చేసి మంచి నీరు తాగాల్సిన పరిస్థితి వచ్చింది. వెంటనే వంద మీటర్ల దూరంలో టెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

యూనివర్సిటీల ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి



నవతెలంగాణ-భువనగిరి టౌన్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులను ఏబీవీపీ నాయకులు మద్యం మత్తులో కత్తులతో దాడి చేయడానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజులు తీవ్రంగా ఖండించారు. గురువారం భువనగిరి ప్రిన్స్ కార్నర్ వద్ద ఏబీవీపీ గుండాల దాడిని ఖండిస్తూ వారి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘం ఎన్నికలలో లెఫ్ట్ కూటమి విద్యార్థి సంఘం గెలుపొందిన నేపథ్యంలో జీర్ణించుకోలేక ఏబీవీపీ దాడులు చేస్తున్నారన్నారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎండి లతీక్ అహ్మద్ యూనిట్ సెక్రటరీ కృప మరియా జార్జ్‌పై దాడి చేశారు. మహిళా నాయకురాలపై భౌతికంగా దాడులకు పాల్పడ్డారన్నారు. విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై జరిగిన దాడిని ఖండిస్తున్నామన్నారు. ఈ చర్యలకు పాల్పడిన వారిని శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, పట్టణ ఉపాధ్యక్షులు ఈర్ల కార్తీక్, మాటూరి సోహన్ రాంబాబు, సాయి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులు దాడిని సబండ వర్గాల నాయకులు, ప్రజా సంఘాలు ఖండించాలని ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులపై కత్తులతో దాడి నీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కాసుల నరేష్ మాట్లాడారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎండి లతీక్ అహ్మద్ యూనిట్ సెక్రటరీ కృప మరియా జార్జ్ తదితరులపై దాడి చేశారని, మహిళా సహచరులను ఏబీవీపీ గుండాలు దుర్భాషలాడారని, మహిళలని చూడకుండా భౌతికంగా దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నాగరాజు, కంతి రాజు కుమార్, పుట్టల శ్రీరామ్,కంతి బన్నీ తదితరులు పాల్గొన్నారు.

లౌకిక వాదులు ఏకం కావాలి

- ఎన్‌పీఆర్‌డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-రామన్నపేట

లౌకిక శక్తులన్నీ ఏకమై భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ఎన్పిఆర్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ కోరారు. మండలంలోని కక్కిరేణి గ్రామంలో గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాయకులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన వికలాంగుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వనం ఉపేందర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దశాబ్ద కాలంగా సాగించిన పాలనతో లౌకికవాద, ప్రజాస్వామ్యం ప్రమాదంలోపడిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు హామీ ఇచ్చినట్లుగా 6000 రూపాయల పెన్షన్ను వెంటనే అందివ్వాలని డిమాండ్ చేశారు. ప్రయివేటు రంగంలో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన గ్రామ కమిటీనీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా కమిటీ సభ్యులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, కక్కిరేణి గ్రామ అధ్యక్షురాలు కన్నబోయిన మంగమ్మ, గ్రామ ప్రధాన కార్యదర్శి చిల్లా రమాదేవి, కోశాధికారి కన్నబోయిన రాములు, ఉపాధ్యక్షులు కన్నబోయిన బిక్షపతి, సహాయక కార్యదర్శి కన్నబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



భూదాన్ భూములను కాపాడుకోవాలి

- గాంధీ గ్లోబల్ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

భూదాన్ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, దేశంలో ఎక్కడా జరగని భూ పంపిణీ తెలంగాణ రాష్ట్రంలో భూదాన్ పోచంపల్లిలో ఆచార్య వినోబాభావే అడగగానే ఈ ప్రాంతానికి చెందిన వెదురు రామచంద్రారెడ్డి తనకున్న దాంట్లో 100 ఎకరాలు భూదానం చేసిన ఘనత పోచంపల్లికి దక్కుతుందని గాంధీ గ్లోబల్ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం 71 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెదురి రామచంద్రారెడ్డి వినోబ భావే కాంస్య విగ్రహాలకు పూలమాలవేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలోనే కొన్ని లక్షల ఎకరాలు భూమిని సేకరించి లక్షల పేద కుటుంబాలకు భూదానం చేసిన ఘనత వినోబాభావే స్ఫూర్తిదాయకమన్నారు. భూదాన్ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు దేశంలో భూములేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారన్నారు. వారికి భూధాన్ భూములు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. వినోబబావే పోచంపల్లి ని రెండవ జన్మస్థలం గా భావించాలని కొనియాడారు వినోబాభావే ఆరంభించి భూదాన ఉద్యమ స్ఫూర్తితో దేశంలో లక్షల ఎకరాలు పంచిపెట్టిన ఘనత వినోబా భావే తెలంగాణ ప్రాంతంలో 10 లక్షల ఎకరాల భూమి వరకు భూదాన భూములు ఉన్నాయన్నారు ప్రజలు భూ హక్కుల పరిరక్షణ కోసం గ్రామానికి ఒక్కరు చొప్పున భూమి హక్కుల సైన్యం నిర్మించుకోవలసిన ఉందని అన్నారు. ప్రతి పేదవాడు భూదాన్ యజ్ఞం బోడు ద్వార 60 గజాలు భూమి ఇల్లు కట్టుకుందామని అనుకుంటే వాళ్ళ దగ్గర నుంచి లాక్కునే పరిస్థితి చేస్తున్నారని అన్నారు. పోచంపల్లి మాజీ సర్పంచ్ నోముల గణేష్ ఏలే బిక్షపతి సార బాలయ్య.గుడిగంటి మల్లేశం కర్నాటి అంజమ్మ మురళి భూదాన యజ్ఞం బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి విరాళాలు

నవతెలంగాణ
ఆత్మకూరు(ఎం)రూరల్



మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో కూరెళ్ల దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విరాళ సేకరణ నిర్వహించారు. గూడ పరమేశ్వర్ రూ.2,16,000లు. దోర్నాల నరసింహారెడ్డి మంజుల రూ.1లక్ష 16 వేలు గూడ జగదీశ్వర్ రూ.1,16,000లు, ఇరుకుల్ల శ్రీనివాసులు రూ.51,000లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు మోతే యాదగిరి రెడ్డి, సలహాదారుడు భాష బోయిన ఉప్పలయ్య, ఇరుకుల్ల శ్రీనివాసులు, కమిటీ సభ్యులు ఎరుకల స్వామి, భాష బోయిన సత్యనారాయణ,రాములు, కూరెళ్ళ రమేష్, ఘనగాని శీను, సుధా గాని రమేష్, భాష బోయిన ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలు ప్రతిష్టాపనోత్సవ కరపత్రం విడుదల



కూరెళ్ళ గ్రామంలో కాకతీయుల కాలంనాటి ప్రాచీన శివాలయం రామాలయం అందుకు సంబంధించిన శిలాశాసనం గలదు అట్టి గుడులలో విగ్రహాల ప్రతిష్టాపన ధ్వజస్తంభములు నవగ్రహ విగ్రహాలు ప్రతిష్టాపన సందర్భంగా గ్రామంలో గ్రామ పెద్దల గ్రామ ప్రజల అందరి ఆధ్వర్యంలో గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ తీసుకొని గురువారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భాష బోయిన ఉప్పలయ్య భాష బోయిన పాపయ్య గుండా బాలాజీ మోతియాది గిరి రెడ్డి ఎరుకల స్వామి భాష బోయిన సత్యనారాయణ కూరెల్ల రమేష్ భాష బోయిన రాములు గుండ భద్రయ్య కందులసంతోష్ సుదగాని శ్రీహరి వేముల బిక్షం మారుపాక ముత్తయ్య గడ్డం అశోక్ దొంతర బోయిన వెంకటేష్ మరి పెళ్లి రాములు మారు పాక మల్లేష్ భాష బోయిన ఎల్లయ్య బోయిన పెద్దలు సుదగాని రమేష్ భాష బోయిన ఐలయ్య నెమ్మని బిక్షం బెజ్జంకి బిక్షం జంజిరాల సోమయ్య గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షపాతిని గెలిపించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి రూరల్: కార్మిక వర్గ హక్కులకోసం నిరంతరం పోరాటాల నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌కు కార్మికులు ఓటు వేసి గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ అన్నారు. బుధవారం భువనగిరి మండలంలోని వీర వెళ్లి చందుపట్ల గ్రామాలలో ఉన్న హమాలీ బిల్డింగ్ తదిత రంగాల కార్మికులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జె వెంకటేష్ మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో కార్మిక వర్గ సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌కు అమూల్యమైన ఓటు వేసి కార్మిక వర్గం గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, నాయకులు లక్ష్మయ్య, కిష్టయ్య, నరసింహ, అంజయ్య, పరమేష్, జాంగిర్, చంద్రమౌళి, స్కైలాబ్, శ్రీహరి, దాసు, ఐలేష్, భూములు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: నిత్యం పేద ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సభ్యులు జి శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు తుమ్మల నర్సిరెడ్డి కోరారు. గురువారం ఆ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో మండలంలోని శేరిగూడెం, చిమిరాల గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రజలను ఓట్లు అడిగే హక్కు కేవలం కమ్యూనిస్టులకె ఉందన్నారు. భువనగిరిలో బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు.గతంలో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్,కాంగ్రెస్ నుంచి గెలుపొందిన కోమటిరెడ్డి బ్రదర్స్ నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.ప్రజా సమస్యలపై నికరంగ పోరాడే సిపిఐ(ఎ) కు ఒకసారి అవకాశం కల్పించాలన్నారు.శేరిగూడెం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్య క్రమంలో సీపీఐ(ఎం)జిల్లాకమిటి సభ్యులు గుంటోజ శ్రీనివాస్ చారి,మండల కమిటి సభ్యులు కర్తాల బిక్షం, గుంటోజ సుధర్శన్ చారి,డి.నారాయణరెడ్డి,వి. భసవరెడ్డి,ఆకుల మల్లారెడ్డి,కర్థాల సత్తయ్య, యస్.సత్తిరెడ్డి,గుంటోజ కృష్ణయ్య చిమిర్యాల గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో తుమ్మల నర్సిరెడ్డి,సుర్వి కిరణ్, మల్లేపల్లి లలిత,దుర్గా రెడ్డి,విశ్వనాథ చారి తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్: దేశంలో మతోన్మాదాన్ని సృష్టిస్తున్న బీజేపీని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రాఘవాపురం గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగిర్ గెలుపు కోరుతూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. నేడు జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) రోడ్ షో లోఅధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ(ఎం) నామినేషన్‌కు కార్మికులు, కూలీలు, రైతులు, మేధావులు, కర్షకులు, ఉద్యోగులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కార్యదర్శి బందారు శ్రీరాములు, రాఘవపురం గ్రామ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యురాలు సిలివేరు కవిత, జక్కి మల్లేష్, రక్తన్ని ఎట్టమ్మ, జక్కీ అనసూయ, మంద మనమ్మ, రక్తని నరసమ్మ, జక్కీ సంజీవ, మూర్తిగల్ల కృష్ణ పాల్గొన్నారు.



నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ అన్నారు. పట్టణంలో గురువారం సీపీఐ పార్టీ కార్యాలయంలో శ్రీను అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు మండలం పరిధిలో నీటి ఎద్దడి ఏర్పడడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం నీటి ఎద్దడిని నివారించి ప్రజలను ఆదుకోవాలని ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎండాకాలంలో ఉపాధి కూలీలకు టెంట్లు, నీళ్లు, మెడికల్ కెట్లు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. ప్రభుత్వం ప్లాంట్లు ఏర్పాటు చేసి వాడవాడకు తాగునీళ్లు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



తొండ్లాయిలో అన్నదానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని తొండ్లాయి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలో గల సీతారామస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బింగి మహేష్ యాదవ్ ఝాన్సీ దంపతులు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

వరి గోస

- పశువులకు మేతగా మారుతున్న పంటలు
- వరిసాగుకు అందని నీరు



నవతెలంగాణ-పెన్ పహాడ్

ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చే సమయంలో అన్నదాతలకు దిగులు తప్పడం లేదు. చేతికొచ్చిన పంట పొలాలు నీరందక నెర్రలు బారుతుంటే గుండెపగిలినట్టు అవుతోంది. ఎంతో ఆశతో పెట్టుబడి పెట్టి వరిసాగు చేస్తే పొట్ట దశకు వచ్చేసరికి సక్రమంగా నీరందక దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. చేతికొచ్చిన పంట పశువులకు మేతగా మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే కన్నీరు తెప్పించే సంఘటన మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతులు ముదిరెడ్డి సోమిరెడ్డి ఎనిమిది, దొంతగాని గోపయ్య మూడు, దొంతగాని వెంకన్న రెండు, మంగ సైదులు రెండెకరాల్లో వరి సాగు చేయగా నీరు లేక ఎండిపోవడంతో బుధవారం పశువులను మేపారు. కేవలం గ్రామంలోనే దాదాపు 100 ఎకరాల్లో నీరు లేక పంటపొలాలు ఎండిపోయాయాని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్ట పరిహారం అందించేలా కృషి చేయాలని రైతులు కోరుతున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో యాసంగిలో వరి పంట 23,185 ఎకరాలలో రైతులు సాగు చేశారు. కాళేశ్వరం జలాలు రాక, బోరు పంపుల్లో నీళ్లు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సరఫరా ఉన్నా, ఎండకాలం ముదరకముందే భూగర్భజలాలు అడుగంటిపోయి, కాళేశ్వరం జలాలు లేక పంటలు ఎండిపోతున్నాయి. నీరు ఎక్కువగా ఉన్న బోరు పంపుల్లో కూడా, సగానికి పైగా నీళ్లు తగ్గి, పంపుల్లో కుళాయిలో వచ్చినట్టు నీరు వస్తుంది. దీంతో దిక్కు తోచని స్థితిలో రైతులు ఆవేదన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంటలకు బీమా సౌకర్యం కల్పిస్తామని హామీనిచ్చిందనీ, ఆ హామీ మేరకు నష్టపోయిన పంటలకు పరిహారం అందేలా చూడాలని, వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.

పెట్టిన పెట్టుబడి కూడా రాకపాయే:



దొంతగాని గోపయ్య- గాజులమల్కాపురం

నాలుగు ఎకరాలలో వరి పంట సాగు చేశాను. భూగర్భజలాలు తగ్గిపోయి పంటకు నీరు అందలేదు. ఆశతో పెట్టుబడి పెట్టి, వరి సాగు చేస్తే, పొట్ట దశకు వచ్చేసరికి సక్రమంగా నీరందక దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీళ్లు లేక పశువులను మేపుతున్నాం. సాగుచేసిన ప్రతి రైతుకూ బీమా సౌకర్యం కల్పించాలి.

నీరందక పొలాలు నెర్రలు బారాయి:



దొంతగాని వెంకన్న- గాజులమల్కాపురం

రెండెకరాల్లో వరి పంట సాగు చేసిన. భూగర్భజలాలు తగ్గి, బోరు బావులు, వ్యవసాయ బావుల్లో నీరందక వరి పొలాలు ఎండి, నెర్రలు బారాయి. ఎనిమిది గంటలు నీరందించే బావుల్లో ప్రస్తుతం మూడు గంటలు కూడా నీరు రావడం లేదు. నార్లు పోసిన సమయంలో ఓ మోస్తారంగా నీరు పోసిన బోరుబావులు ఇప్పుడు పూర్తిగా ఎండు ముఖం పట్టాయి. సాగు చేసిన వరి పొలాలు ఎండిపోతున్నాయి. విద్యుత్ సమస్య లేకపోయిన బోర్లలో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం గుర్తించి నష్టపోయినా రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

జనార్దన్‌రావుకు శ్రద్ధాంజలి ఘటించిన గుత్తా, కంచర్ల



నవతెలంగాణ -నల్లగొండ టౌన్

బిఆర్ఎస్ సీనియర్ నేత సంధినేని జనార్దన్ రావు పార్థివ దేహానికి గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.టిడిపి హయాం నుంచి తనతోనే నడుస్తున్న సంధినేని జనార్దన్ రావు ఇకలేరు అనే కఠోరమైన నిజాన్ని తట్టుకోలేకపోతున్నానని కంచర్ల భూపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అన్ని విధాల అండగా ఉంటానని భరోసా కల్పించారు.

నకిరేకల్ : నల్లగొండ బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి, మంగళపల్లి గ్రామ నివాసి సంధినేని జనార్దన్ రావు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేరువేరుగా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తేనే ప్రజాస్వామ్యానికి మనుగడ

- కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి విస్తృత ప్రచారం

నవతెలంగాణ -మిర్యాలగూడ



కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తేనే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందని నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపులో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో కలిసి వాకర్స్ ను పలకరించారు. రైతు బజార్లో, సుతారి అడ్డా వద్ద సందర్శించి రైతులు, కూలీలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా హెూటల్ వద్ద ఓటర్లను కలిసి ఓటను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతతత్వ పార్టీ రాజ్యమేలుతుందని మరోసారి మోడీ గెలిస్తే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. తనను గెలిపిస్తే నిరంతరం అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిల వెంకన్న, పొదిల శ్రీను, మొయిజ్, అర్జున్, రామకృష్ణ, పగిడి నర్సింహ రావు, ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బి కల్వర్టుపై ఇంటి నిర్మాణం

- చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఫిర్యాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ



కోదాడ జడ్చర్ల హైవేపై ఆర్ అండ్ బి కల్వర్టుపై ఇల్లు నిర్మాణం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు బసవోజు అశోక్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు రేమిడల పరుశు రాములు కోరారు గురువారం ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ జడ్చర్ల హైవే పై అవంతిపురం గ్రామం వద్ద ఆర్ అండ్ బి కల్వర్టు ను గ్రామానికి చెందిన దాసరి మంగమ్మ ఆక్రమించుకొని రేకుల షెడ్డు నిర్మించుకుందని తెలిపారు. ఆ షెడ్డు వెనకాలే తన రెండు గుంటల భూమి ఉందని 2021లో కొనుగోలు చేశానని చెప్పారు. ముందు భాగంలో ఆర్ అండ్ బి కల్వర్టుండగా దానిపై నుంచే రాకపోకలు జరుగుతున్నాయని ఆ కలవర్టును ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం చేసారని ఆరోపించారు. ఈ విషయంపై ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, పంచాయతీ కార్యదర్శి, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా షెడ్ తొలగించాలని ఆదేశించారని తెలిపారు. అక్రమ కట్టడాన్ని తొలగించకుండా ఆ గ్రామ ఎంపిటిసి భర్త సురేష్ అడ్డు . అడ్డుపడుతున్నాడని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. తన ప్లాట్ వద్ద కూడా రాకుండా బెదిరిస్తున్నట్టు చెప్పారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మించిన రేకుల షెడ్డు ను తొలగించి ఆర్ అండ్ బి కల్వర్టును కాపాడడంతోపాటు తనకు న్యాయం చేయాలని కోరారు.

ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన అవ్వారి గీత శ్రీనివాస్

నవతెలంగాణ- చండూరు



చండూరు వైస్ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్ గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గా బాధ్యతలు స్వీకరించారు. మండల పరిషత్ అధికారులు పై అధికారుల ఉత్తర్వుల మేరకు బాధ్యతలను అప్పగించారు. ఈనెల 1న పల్లె కళ్యాణి రవికుమార్ పై అవిశ్వాసం నెగ్గడంతో ఎంపీపీ స్థానం ఖాళీ అయ్యింది. కాగా అధికారులు ఎంపీపీ స్థానాన్ని ఇన్ని రోజులు ఖాళీ ఉంచి నిబంధనలు తుంగలో తొక్కారనే విమర్శలు వినిపించాయి. ఎట్టకేలకు ఎంపీపీ బాధ్యతలను వైస్ ఎంపీపీ కి అప్పగించారు. బాధ్యతలు చేపట్టిన అవ్వారి గీత జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ఆశీస్సులు తీసుకున్నారు. ఉడతలపల్లి ఎంపీటీసీ కావాలి మంగమ్మ ప్రసాద్ తో పాటు గట్టుప్పల్ కు చెందిన మాజీ ఎంపీటీసీ బండారు చంద్రయ్య, పున్న కిషోర్, చెరుపల్లి కృష్ణ, పున్న ఆనంద్, చిలువేరు అయోధ్య జూలూరు పురుషోత్తం తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ గా నియామకమైన కొద్ది రోజులకే ఎంపీపీగా బాధ్యతలు చేపట్టడం పట్ల స్వగ్రామమైన గట్టుప్పల వాసులు పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

నల్గొండ పార్లమెంటు ఎన్నికల ఎస్సీ సెల్ ఇన్‌చార్జ్‌గా వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ఎస్సీ సెల్ ఇన్చార్జిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన నర్సింగ్ వెంకటేశ్వర్లు నియమిస్తూ గురువారం ఉత్తర్వులు అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో సీనియర్ దళిత కాంగ్రెస్ నాయకుడిగా ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడిగా ప్రస్తుతం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నా సేవలను గుర్తించి నల్గొండ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ గా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో రఘువీర్ రెడ్డికు అత్యధిక మెజారిటీ తో గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు.



చలివేంద్రం ఏర్పాటు

ఆత్మకూరు ఎస్ :మండలం లోని ఏపూర్ గ్రామంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ అధ్యక్ష కార్యదర్శులు పోకబత్తిని వంశీ, కల్లెపల్లి కిరణ్ లు మాట్లాడుతూ ఎండాకాలం లో సాధారణం కంటే ఎక్కువ స్థాయిలో ఎండలు బాగా మండిపోతున్నవి కనుక పాదచారులు ఏపూర్ నుంచి సూర్యాపేటకు వివిధ గ్రామాలకు ప్రయాణాలు సాగిస్తున్నటువంటి ప్రయాణికులకు యాచకులకు అందరికీ మంచినీళ్లు అందించాలని లక్ష్యంతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అందరూ కూడా ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు పోకబత్తి నవీన్, కస్తూరి నాగరాజు బోయిళ్ళ రంజిత్,వర్ధ రాము, కస్తూరి నరేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -చిట్యాలటౌన్

మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అంతటి వెంకటరమణ కుటుంబానికి గురువారం అంతటి వారి కుల సంఘం చిట్టి నుండి 20వేల రూపాయల ఆర్థిక సహాయం భార్య అంతటి పద్మకు అందజేశారు. వీరికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఆపదలో ఆదుకోవడానికి అంతటి వారి ఉమ్మడి చిట్టి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో చిట్టి ఏజెంట్లు అంతటి శ్రీహరి ,అంతటి శ్రీను, సభ్యులు అంతటి స్వామి, అంతటి ఆది మల్లేష్, అంతటి నరసింహ, అంతటి అంజయ్య ,అంతటి మల్లేష్ అంతటి సత్తయ్య, అంతటి రాజు, మల్లం మహేష్, అంతటి ఆది ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులోకి క్యాన్సర్ వైద్యం

- అపోహలు వీడండి... ధైర్యంగా ఉండండి
- జాగ్రత్తలు తీసుకుంటే క్యాన్సర్ దూరం
- విలేకర్ల సమావేశంలో డాక్టర్ హరీష్ కంచర్ల

నవతెలంగాణ- మిర్యాలగూడ



ప్రస్తుతం వైద్యరంగంలో క్యాన్సర్ కు మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని ప్రజలు అపోహలు వీడి ధైర్యంగా ఉండాలని సీనియర్ క్యాన్సర్ స్పెషలిస్ట్, హెమటాలజిస్ట్ డాక్టర్ హరీష్ కంచర్ల అన్నారు..బ్లడ్ క్యాన్సర్‌లపై అవగాహన కల్పించేందుకు, గురువారం యశోద హాస్పిటల్, సోమాజిగూడ, హైదరాబాద్ వారి అధ్వర్యంలో స్థానిక స్వాగత్ గ్రాండ్ హెూటల్ లో బ్లడ్ క్యాన్సర్ పై సర్వైవర్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చికిత్స తర్వాత మనలాగే పూర్తిగా సాధారణ జీవితాన్ని గడపవచ్చు అన్నారు. బ్లడ్ క్యాన్సర్, హెమటోలాజిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారని, ఇది రక్తం, ఎముక మజ్జ లేదా శోషరస వ్యవస్థను ప్రభావితం చేసే ఒక రకమైన క్యాన్సర్ అన్నారు. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్‌లు ఉన్నాయన్నారు. దేశంలో సంవత్సరానికి 7.80 లక్షల కొత్త క్యాన్సర్లు నిర్ధారణ అవుతున్నాయని, దేశంలో ప్రతి 7 సెకన్లకు ఒక కొత్త రక్త క్యాన్సర్ నిర్ధారణ అవుతుందన్నారు. ప్రతి 20 సెకన్లకు ఒకరు బ్లడ్ క్యాన్సర్ తో మరణిస్తున్నారని తెలిపారు. బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారికి పూర్తిగా నయం చేసే అవకాశం ఉందన్నారు.క్యాన్సర్ స్క్రీనింగ్, క్యాన్సర్ వ్యాక్సినేషన్ గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ రోగులకు నయం చేస్తున్నామని తెలిపారు. మిర్యాలగూడ కి చెందిన 24 ఏండ్ల సాఫ్టువేర్ స్టూడెంట్ కి, 28ఏండ్ల బ్యాంకు ఎంప్లాయ్ కి ప్రాణాంతక అక్యూట్ లింఫొబ్లాస్టిక్ లుకేమియా కోసం కీమోథెరపీ చేయించుకున్నారని, ఇప్పుడు పూర్తిగా ఆరోగ్యవంతంగా వున్నారని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ బాలాజీ నాయక్ కార్పొరేట్ రిలేషన్ మేనేజర్ పరమేష్ అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్


జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో వాతావరణం చల్లబడిందని సంతోషి స్తున్న సమయంలోనే భానుడు తిరిగి భగ్గు మంటున్నాడు. రెండు రోజుల్లోనే ఉష్ణోగ్రత అయిదు డిగ్రీలకు పైగా పెరిగింది. సాధా రణం కన్నా ఉష్ణోగ్రతలు పెరుగుతుండ టంతో వడగాలులు వీస్తున్నట్లు వాతావరణ శాఖ తెలియజేసింది. మరో రెండు రోజులు ఉష్ణోగ్రతతో పాటు వడగాలుల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో ఈ సీజన్లో సాధా రణం కంటే ఉష్ణోగ్రతలు ఎక్కువ నమోద వుతున్నాయని అధికారులు పేర్కొంటున్నారు. నల్గొండ జిల్లాలో బుధవారం సగటు ఉష్ణోగ్రత అత్యధికంగా 43 డిగ్రీలు అత్యల్పంగా 23 డిగ్రీలు నమోదయింది. గురువారం నల్లగొండ పట్టణంలో 43.8ీ ఉష్ణోగ్రత నమోదు అయింది. జిల్లాలో అత్యధికంగా మాడుగుల పల్లి లో 45.2 ఉష్ణోగ్రత నమోదయ్యి రెడ్ జోన్ ను సూచిస్తుంది.ఆ తర్వాత కట్టంగూర్, ఇబ్రహీంపేట, నాంపల్లి, బుగ్గ బావులలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అదేవిధంగా మిర్యాలగూడ, తిరుమలగిరి సాగర్, చందంపేటలలో 44.3. దామరచర్ల, నిడమనూరు అడవిదేవులపల్లి లో 43.9, గుర్రంపోడు, తిప్పర్తి, లో 43.3. చండూరు, నార్కెట్పల్లి, త్రిపురారం, గట్టుప్పల్, మునుగోడు, గుండ్లపల్లి లో 43.1 ఉష్ణోగ్రత నమోదు కాగా కొన్ని మండలాలలో 42 డిగ్రీల ఉష్ణోగ్రత, మరికొన్ని మండలాల్లో 41 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అత్యల్పంగా మర్రిగూడ మండలంలో 40.0, చింతపల్లిలో 39.5 ఉష్ణోగ్రత నమోదయింది.

గడప దాటలేక.. ఉక్కపోత తట్టుకోలేక..

తప్పనిసరి పరిస్థితులలో వివిధ పనుల నిమిత్తం బయటకి అడుగు పెడుతున్న ప్రజలు గడప దాటలేక ఉక్కపోత తట్టుకోలేక సతమతం అవుతున్నారు. కాగా గురువారం ఎండ తీవ్రతకు నల్లగొండ పట్టణంలోని ప్రధాన కూడలైన ప్రకాశం బజార్, భాస్కర్ టాకీస్, క్లాక్ టవర్, రామగిరి చౌరస్తా, ఎన్జీ కళాశాల కూడలి నిర్మానుషంగా మారాయి. ఇకపోతే ఎండల నుండి ప్రజలు రక్షణ పొందాలని అవసరమైతే తప్ప బయటికి రావద్దని వైద్యులు సూచిస్తున్నారు. మరి ముఖ్యంగా ఉదయం 11 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఎండ తీవ్రత అతిగా ఉంటుందని బయటకి వెళ్లకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. కావలసిన ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ, పానీయాలను తీసుకుంటూ వేసవి కాలం గడిచే దాకా జాగ్రత్తగా ఉండాలని, మరి ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలకు జాగ్రత్త మరింత అవసరమని సూచిస్తున్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ దాడికి ఖండన

నవ తెలంగాణ- దేవరకొండ



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకులపై ఏబీవీపీ గుండాలు మద్యం మత్తులో కత్తులతో చేసిన దాడిని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండించారు . గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ మొన్న జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికలలో లెఫ్ట్ కూటమి విద్యార్థి సంఘం గెలుపొందిన నేపథ్యంలో జీర్ణించుకోలేక ఏబీవీపీ గుండాలు మద్యం మత్తులో దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు ఎండి లతీక్ అహ్మద్ యూనిట్ సెక్రటరీ కృప మరియా జార్జ్ తదితరులపై దాడి చేశారన్నారు. మహిళలని చూడకుండా భౌతికంగా దాడులకు పాల్పడ్డారన్నారు. మూడు రోజుల క్రితం ఎస్ఎఫ్ఐ సభ్యుడు హర్షపై దాడి చేశారని , ఈ క్రూరమైన హింసకు పాల్పడ్డారని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ప్రశ్నించలేని ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యల కోసం నిరంతరం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులపై దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ హింసను తీవ్రంగా ఖండిస్తు పోలీసులు సంబంధిత దోషులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రామావత్ లక్ష్మణ్,ఆంజనేయులు, మనోహర్, సిద్ధార్థ,వంశీ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

చండూరు :మండలం లోని పుల్లెంల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు బోడంగిపర్తి, తస్కనిగూడెం, శిర్దేపల్లి, పుల్లల,కొండాపురం,షెరిగూడ కు విద్యుత్ లైన్ ల మరమ్మతుల కారణంగా , విద్యుత్ లైన్ ల కింద చెట్ల ను తొలగించుటకు గాను శుక్రవారం ఉదయం 7.00 గ.ల నుండి 11.00 గ.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఏఈ వి.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిన తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్ నాయక్

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

తిరుమలగిరి సాగర్ మండల ఎంపీపీ అంగోతు భగవాన్ నాయక్ బి.ఆర్.ఎస్ పార్టీ కి రాజీనామా చేసి నాగార్జున సాగర్ నియోజకవర్గ శాసన సభ్యులు జయవీర్ రెడ్డి సమక్షంలో నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు.వీరిని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మాజీ ఎంపీపీ శంకర్ నాయక్,వైస్ ప్రసాద్,కాంగ్రెస్ తిర్మలగిరి సాగర్ మండల అధ్యక్షుడు కృష్ణ నాయక్,నాయకులు ఉంగరాల శ్రీనివాస్,పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సదరం సర్టిఫికెట్ ఇప్పించండి సారూ..



నవ తెలంగాణ -ఆత్మకూర్ ఎస్

మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన నిరుపేద వికలాంగురాలు రేసు రామ నర్సమ్మ కు 90 శాతం అంగవైకల్యం ఉన్న సదరం సర్టిఫికేట్ మాత్రం వైద్యుల నిర్లక్ష్యం వల్ల అందలేదు . ఆమెకు గతంలో బోదకాలు ఉండడంతో సదరం సర్టిఫికెట్ కొరకు మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకుంది . బోదకాలు ను పరిశీలించిన డాక్టర్లు 27శాతం మాత్రమే అంగవైకల్యం ఉందని నిర్ధారణ చేశారు. కొద్ది రోజుల తర్వాత బోధకాలను వరంగల్ లోని ఎంజీఎం ప్రభుత్వ హాస్పిటల్ లో శస్త్ర చికిత్స చేసి మొఖాలు కింది భాగం వరకు తొలగించారు. ప్రభుత్వ పథకాల కొరకు దరఖాస్తు చేసుకోవడం కోసం మీ సేవ కేంద్రానికి వెళ్లి దరఖాస్తు చేద్దామంటే గతంలో దరఖాస్తు చేసుకున్నందున కొత్తగా దరఖాస్తు కావడం లేదు. కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి లో ఉన్నత అధికారులకు విన్నవించకొని ధరఖాస్తు ఇచ్చినా ఫలితం లేదు. సూర్యాపేటలోని ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్లను సంప్రదించిన ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సర్టిఫికెట్ మాత్రం ఇవ్వడం లేదు. నిరుపేద కుటుంబానికి చెందిన రామనరసమ్మకు పని చేసుకోలేక అంగ వైకల్యం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సదరం సర్టిఫికేట్ ఇప్పిస్తే ప్రభుత్వం ద్వారా వచ్చే పింఛన్ ద్వారా భరోసా కల్పించాలని రామనరసమ్మ కోరుకుంటున్నది.

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

నవ తెలంగాణ- నకిరేకల్



వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఏవీఎం 1990-1991 పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన చలివేంద్రం ను గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ సేవా కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు చలివేంద్రాని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. వేసవి కాలంలో రోడ్ల పై వెళ్లే పాదచారులు, వాహనదారులు పాటు వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత పెరిగే పరిస్థితి ఉన్న నేపథ్యంలో ప్రజలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ, ఆరోగ్య పరిరక్షణ చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధ్యక్ష పదవి మాదిగలకు కేటాయించాలి

- మోత్కుపల్లి ప్రవీణ్

నవతెలంగాణ-రాజాపేట

బీఆర్ఎస్ మండల అధ్యక్ష పదవిని ఈసారి మాదిగలకు కేటాయించాలని ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు మోత్కుపల్లి ప్రవీణ్ కోరారు. గురువారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు మండల పార్టీ ఏనాడు కేటాయించలేదన్నారు.

రేణిగుంట కాంగ్రెస్ అధ్యక్షునిగా నగేష్

నవతెలంగాన-రాజాపేట



మండలంలోని కాంగ్రెస్ పార్టీ రేణికుంట గ్రామ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా బొద్దుల నగేష్ కుమార్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా బూరుగు నర్సిరెడ్డి, నక్క మల్లయ్య, ఉపాధ్యక్షునిగా నాగపురి సదానందం, కోరే కృష్ణ, యువజన విభాగం అధ్యక్షులుగా పోసికొండ మధు, బీసీ సెల్ అధ్యక్షులు గా పోసుగొండ రాములు, కోరే మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా రంగల బాలరాజు, అన్ని విభాగాల శాఖల అధ్యక్ష ఉపాధ్యక్ష కార్యదర్శులు సహాయ కార్యదర్శిలను ఎన్నుకున్నారు. అనంతరం నగేష్ ను సత్కరించి అభినందించారు.

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి

- సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ- నూతనకల్



ప్రశ్నించే గొంతుక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను ఓటు వేసి భువనగిరి పార్లమెంట్‌కు పంపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి కోరారు,, గురువారం మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జహంగీర్ 30 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేశారన్నారు. రైతంగ సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. విద్యార్థి ,మేధావులు ,చైతన్యం గల తుంగతుర్తి నియోజకవర్గం గత పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని యువత సీపీఐ(ఎం) ఓటేసి గెలిపించాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలుగా పాలనలో నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటాయన్నారు. మోడీ అధికారంలోకి రాకముందుకు అనేక వాగ్దానాలు చేశారని ఇండ్లు లేని వారి కోసం ఇండ్ల నిర్మాణం చేపడతామని బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని ప్రజల ఖాతాలో వేస్తామని ఉద్యోగాలు ఇస్తామని అనేక హామీలు ఇచ్చి గెలుపొంది 10 సంవత్సరాలు అయినా హామీల అమలులో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు దేశంలో బిజెపి కుల,మత లా మధ్య వినేదాలు సృష్టిస్తూ విభేదాలను సృష్టిస్తుందని అన్నారు. మరోసారి కేంద్రంలో ప్రధానిగా మోడీ వస్తే దేశం కాషాయ రంగులోకి మారుతుందని రాజ్యాంగాన్ని మార్చి ఉన్నత వర్గాలకే మేలు జరిగే విధంగా చేస్తారని విమర్శించారు. ఇప్పటికే మోడీ పాలనలో మహిళలకు, దళితులకు రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు బిజెపి నీ వ్యతిరేకించే ఏ సంస్థనైనా ఈ డి ,సి పి ఐ లతో దాడి చేయించి జైలు లో పేడుతున్నారని అన్నారు. సిపిఎం పార్టీ పోరాట పలితంగానే దేశవ్యాప్తంగా ఉపాధి హామీ కొనసాగుతుందని గుర్తు చేశారు . నేడు భువనగిరిలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి పోలిట్ బ్యూరో సభ్యులు బి వీ రాఘవులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై ఈ కార్యక్రమంలో సిపిఎం అభిమానులు కార్యకర్తలు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జి నరసింహారావు, కొప్పుల రజిత, నూతనకల్ మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి ,మద్దిరాల మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండల నాయకులు గజ్జల్ల శ్రీనివాస్ రెడ్డి బాణాల విజయ్ బాలకృష్ణ తిరుమలేష్ మధు శంకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ ఎస్ .వెంకట్రావు

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్



అమ్మ ఆదర్శ పాఠశాల లో పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గురువారం డి ఈ వో ఎంఈఓ లు హెచ్‌ఎంలు కాంప్లెక్స్ హెచ్‌ఎంలు నోడల్ ఆఫీసర్లతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ బూతులు ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు పోలింగ్ తేది లోపున పూర్తి చెయాలని , పాఠశాలల యొక్క కరెంటు బిల్లులను పాఠశాలల నిధుల ద్వారా చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులను త్వరగా పూర్తి చేయాలని పోలింగ్ బూతులు ఉన్న పాఠశాలలో రాంపులు, కరెంటు ,టాయిలెట్స్ వంటి వాటిని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంఈఓ లు పాఠశాలల హెచ్‌ఎంలు పిల్లలకు అత్యావసరమైన చిన్నచిన్న పలులు పూర్తి అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరివేక్షించి కావాల్సిన అత్యవసరమైన పనులను త్వరగా పూర్తి అయ్యేలా కమిటీలతో చర్యలు తీసుకోవాలన్నారు.హెచ్ ఎం మొబైల్ యాప్ లో అమ్మ ఆదర్శ పాఠశాల యాప్ ను డౌన్లోడ్ చేసుకొని పనిలోయొక్క పురోగతిని ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అలాగే ప్రతిరోజు ఫోటోలను కూడా యాప్ నందు పెట్టాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలకు 23వ తేదీ నుండి సెలవులు కావున పోలింగ్ కేంద్రాలు ఉన్న పాఠశాలల యొక్క తాళాలను పంచాయతీ సెక్రెటరీలకు అందజేయాలని హెచ్‌ఎం లకు కలెక్టర్ తెలిపారు. ఈ కాన్ఫరెన్స్లో డిఇఓ అశోక్ కుమార్ ,హేచ్‌ఎంలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

జహంగీర్ నామినేషన్ రోడ్ షోకు వేలాదిగా తరలిరండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం

నవతెలంగాణ- మునుగోడు



నేడు భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు నిర్వహించే భారీ రోడ్డు షోకు మునుగోడు నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం కోరారు గురువారం మండలంలోని కొరటికల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను పార్లమెంటుకు పంపేందుకు ప్రజలను కోరారు . భువనగిరి గడ్డపైన సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రైవేట్ పరం చేస్తూ దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగమును పెంచి పోషించిందని అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన చరిత్ర ఎర్రజెండదని అన్నారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దొండ ఎంకన్న , బి మల్లేశం , బి కిరణ్ , బి మల్లేశం , బోడిసె మహేందర్ , జంగయ్య , బొడిసే రామకృష్ణ , బొడిసే నరసింహ , గోపమ్మ , అండాలు , ప్రమీల తదితరులు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఉద్యోగులు ఫారం 12 ను అందజేయాలి

- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు ఈనెల 22లోగా ఫారం- 12 ను సమర్పించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన తెలిపారు.22 తర్వాత సమర్పించే ఫారాలు పరిగణనలోకి తీసుకోబడవని ఆమె స్పష్టం చేశారు. పోస్టల్ బ్యాలెట్ పై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు ఉద్దేశించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లోక సభ ఎన్నికలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఇదివరకే ఉద్యోగులు వారి పేర్లను, ఇతర వివరాలను సమర్పించిన వారందరూ తక్షణమే ఓటరు గుర్తింపు కార్డు,డ్యూటీ ఆర్డర్ ఇతర వివరాలతో ఫారం- 12డి ని అందజేయాలని అన్నారు. హెూమ్ వోటింగ్ లో భాగంగా వృద్ధులు, వికలాంగులు అత్యవసర సేవలు అందించే వారికి ఫారం 12-డిని, అదేవిధంగా ఎన్నికల విధులలో ఉండే అధికారులు, సిబ్బంది, పోలీసులు, డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, వివరాలను అందజేయాలని సూచించారు.కాగా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులకు రీసోర్స్ పర్సన్ ఫారం 12 పంపిణీ, పూర్తి చేసిన ఫారాల సమర్పణ, జత చేయాల్సిన ధ్రువపత్రాలు, నిర్దేశించిన సమయం, తదితర వివరాలను క్షుణ్ణంగా ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలోజిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి శ్రీదేవి, జిల్లా ఎన్నికల శిక్షణ రిసోర్స్ పర్సన్ తరాల పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



- ఎంవి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్. వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాల హాస్టల్లో ఫుడ్ పాయిజన్‌కు గురై 6వ తరగతి చదువుచున్న విద్యార్థి సీహెచ్ ప్రశాంత్(12) 5 రోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందడం అత్యంత బాధాకరమైన విషయని ఎంవి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్.వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం పోచంపల్లి మండలం జిబ్లక్ పల్లి గ్రామంలో ప్రశాంత్ తల్లిదండ్రులను, తాత, నానమ్మ, అమ్మమ్మ, మేనమామలను కలిసి ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న రాత్రి హాస్టల్లో ఫుడ్ పాయిజన్ కావడంతో ఇప్పటివరకు 27 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, ఐతే గమనించాల్సిన విషయం ఏమిటంటే.. భువనగిరి గురుకుల పాఠశాలలో జరిగిన ఘటన తెలంగాణా రాష్ట్రంలో మొదటిదీ కాదు చివరిదీ కాదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 982 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల గురుకుల పాఠశాలల్లో దాదాపు 5,58,923 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని ఆయన తెలిపారు. కొన్ని గురుకులాల దుస్థితి, విద్యార్థుల పరిస్థితి మరీ దయనీయమైన స్థితిలో ఉన్నాయన్నారు. రోజుకు మూడు పూటలు భోజనానికి కలిపి మొత్తం 30 రూపాయలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం నాణ్యమైన పోషక ఆహారాన్ని అందించేందుకు బడ్జెట్ ను పెంచాలని, మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు వేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో అనుసరించాల్సిన ప్రమాణాలపై నిర్దిష్టమైన విధి విధానాలు రూపొందించాలని, అవి ఖచ్చితంగా అమలు అయ్యేలా తగిన పర్యవేక్షణా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, ప్రత్యేక కమిషన్ ను వేసి గురుకుల పాఠశాలల తీరును పర్యవేక్షించాలని, ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఆయన వెంట బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్, సామాజిక ఉద్యమ నాయకురాలు బుద్ధుల సునీత లు ఉన్నారు.



మిట్టపల్లి వెంకటేష్ పూజలు

నవతెలంగాణ -మిర్యాలగూడ

శ్రీరామనవమి సందర్భంగా మండలంలోని చిల్లాపురం గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు మిట్టపల్లి వెంకటేశ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాముల వారి కళ్యాణ మహోత్సవంలో వచ్చిన భక్తులకు సుమారు 1500 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ తరపునవెంకటేష్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సాతునూరి వెంకటేశ్వర్లు,గౌరవ అధ్యక్షులు అప్పారావు, సాతునూరి అప్పారావు, అంజయ్య, ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జానపాటి శ్రీనివాస్, అనుముల శ్రీనివాస రెడ్డి,మల్లికంటి రేణుబాబు, పట్టణ రైస్ మిల్లర్లు గుడిపాటి నవీన్, లకుమారపు వరుణ్. కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

కష్టార్జితాన్ని చిన్నపాటి నిర్లక్ష్యంతో పోగొట్టుకోవద్దు

- విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి
- ప్రాచీన గ్రామీణ కళలను కాపాడుకోవాలి
- సీఐ ఎన్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-రామన్నపేట



చిన్నపాటి ఏమరపాటుతో ఎంతో కష్టపడి సంపాదించుకున్న విలువైన వస్తువులను పోగొట్టుకోవద్దని, అత్యంత జాగ్రత్తగా విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని స్థానిక సీఐ నిగిడాల వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం మండలంలోని పల్లివాడ గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న జానపద ప్రాచీన కళా ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్న ఇల్లు గుల్లయ్యే ప్రమాదం పొంచి ఉందని దొంగలు సంచరిస్తున్నారని ఏమాత్రం నిర్లక్ష్యం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. నగలు ధరించి ఆరుబయటగాని, తలుపులు పెట్టుకోకుండా నిద్రించరాదని ఆయన సూచించారు. ఏదైనా పని నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసులకు సమాచారం ఇవ్వాలని, విలువైన వస్తువులను బీరువాలో ఉంచరాదని, జాగ్రత్తగా వెంట తీసుకు వెళ్ళడం గానీ, మీకు భద్రం అనిపించే చోట భద్రంగా దాచుకోవాలని ఆయన సూచించారు. విలువైన వస్తువులను, నగదును ఇంటిలో ఉంచరాదని, బ్యాంకు లాకర్ లో పెట్టుకోవాలని ఆయన తెలిపారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే 100 కు తక్షణమే డయల్ చేయాలన్నారు. ఎవరైనా సైబర్ నేరగాండ్లు ఏదైనా లింకు పంపిన, ఓటిపి చెప్పమన్నా స్పందించవద్దని, ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలన్నారు. యువత మధ్యరాత్రి 12 నుంచి రెండు గంటల వరకు విడతలవారీగా గస్తీ ఏర్పాటు చేసుకొని గమనిస్తూ ఉండాలన్నారు. అంతరించిపోతున్న గ్రామీణ జానపద కళలను, కళారూపాలను పల్లివాడ గ్రామస్తులు కళాకారులుగా మారి ప్రదర్శించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాచీన కళారూపాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎవరైనా రాత్రి వేళల్లో ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అన్ని గుర్తింపు కార్డులు దగ్గర ఉంచుకోవాలన్నారు.

ప్రాణ ప్రతిష్ఠకు సిద్ధమైన శ్రీ కోదండ రామాలయం

- 19 నుండి 21 వరకు ప్రతిష్ట మహోత్సవాలు

నవ తెలంగాణ -నేరేడుచర్ల



నేరేడుచర్ల పట్టణం దాతల సహాయ సహకారాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో దాతల సహాయ సహకారాలతో రెండు కోట్ల రూపాయల తో శ్రీ కోదండ రామాలయం విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహెూత్సవానికి సిద్ధమైంది.ఈనెల 19 20 21 తేదీలలో సీతారామ, లక్ష్మణ , ఆంజనేయ స్వామి విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహెూత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు శ్రీ కోదండ రామాలయం నిర్వహణ కమిటీ ఏర్పాట్లను పూర్తి చేసింది.ఆలయ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారులు రాచకొండసీతారామ నరసయ్య కుటుంబ సభ్యులు 18 కుంటల భూమిని విరాళంగా అందించారు. వేద పండితులు హైదరాబాద్ కు చెందినఉప్పల పనింద్ర శర్మ బృందం గ్రామ పురోహితులు నెమ్మది వెంకటరమణమూర్తి ఆధ్వర్యంలో ఈ నెల 19 న గణపతి పూజతో పూజలు ప్రారంభించనున్నారు.20న హోమాలు మండప పూజ, నీరాజన మంత్రపుష్పాలు చేయనున్నారు.ఈనెల 21న ఉదయం 10:52 నిమిషాలకు ఉత్తర పాల్గొని నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ శుభముహూర్తాన శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ ధ్వజస్తంభ యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నారు.ప్రతిష్ట అనంతరం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం మహా అన్న ప్రసాదం పంపిణీ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఏవీఎం నూతన క్యాంపస్ ప్రారంభం


నవతెలంగాణ -నకిరేకల్



నకిరేకల్ పట్టణంలో ఏవీఎం ఇంగ్లీష్ మీడియం నూతన క్యాంపస్ ను గురువారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అంతకుముందు విద్యాసంస్థల ఆవరణలో వెలసిన సాయిబాబా 25 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 సంవత్సరాలుగా తక్కువ ఫీజుతో విద్యా సేవలు అందిస్తున్న ఏవిఎం విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు. తస్మా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కందల పాపిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, పన్నాల శ్రీనివాసరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్న రెడ్డి, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కందాల శ్రీకాంత్ రెడ్డి, మిట్ట పూర్ణచంద్రారెడ్డి, జితేందర్ రెడ్డి పాల్గొన్నారు..

ఘనంగా రథోత్సవం

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం కొండమల్లేపల్లి పాత ఊరు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నుండి శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర స్వామి అయ్యప్ప స్వామి రథోత్సవాన్ని స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద నాలుగు రహదారుల పైన సీతారాములను ఊరేగింపు చేస్తూ భజన, కోలాటాల ఆటల పాటలతో వైభవంగా స్వామివారి రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నరసింహ, మాజీ చైర్మెన్ వి. దేవేందర్, నల్లగాసు జానీ యాదవ్, సిరందాస్ కృష్ణయ్య కేసాని లింగారెడ్డి ,మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పసునూరి యుగేందర్ రెడ్డి, మారం రవీందర్ రెడ్డి, ఉట్కూరు వేమన్ రెడ్డి, చందా ధనుంజయ, బొడ్డుపల్లి శంకర్, బూడిద మల్లేశం, దేవాలయం మాజీ కార్యదర్శి నీలం లక్ష్మయ్య, ఊరే జనార్ధన్, కే యాదగిరి, సీఐ ధనుంజయ గౌడ్, ఎస్ ఐ రామ్మూర్తి శివ గౌడ్, జనార్ధన్ భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.